MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



HAPPY Independence DAY

# క్రైమ్ మిర్రర్ ®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

మంగళవారం 14-10-2025   పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్


# రాబోయే టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేసేలా ఏటిసి ఏర్పాటు.

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు
- ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో 4 ఏ.టి.సి. సెంటర్లు ఏర్పాటు
- ఖమ్మం అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి తుమ్మల

6లో



## అన్నీ అక్రమాలే... అవకతవకలే, సంఘం చెల్లదు

- అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవు
- ప్రతి పైసా లెక్క చెప్పాల్సిందే
- చిత్తారమ్మ విచారణలో జికోఅ వెంకట్ రెడ్డి వెల్లడి

5లో



## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేంతవరకు ఉద్యమాలు

హిమాయత్‌నగర్,అక్టోబర్13: రాష్ట్రంలోని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసేంతవరకు బలమైన ఉద్యమాలు చేయాలని తెలం గాణ బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు టి.వెంకట్రాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు పిలుపు నిచ్చారు. సోమవారం హిమాయత్‌నగర్‌లోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు పన్నుతున్నాయని ఆరోపించారు. తరతరాలుగా అణిచివేత,వివక్షతకు గురౌవుతున్న బీసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే 42 శాతం రిజర్వేషన్లు అమలు కావాల్సిన అవసరం ఉందన్నారు.

# ప్రజలకు నష్టాన్ని కలిగించే ఏ చర్యనైనా ఉపేక్షించేది లేదు..

## నియోజకవర్గంలో వైన్‌షాపులకు టెండర్లు వేసే వారికి రాజన్న సూచన.

- వైన్ షాపులు ఊరి బయటే ఉండాలి, సిట్టింగ్ నడపడానికి వీలు లేదు.
- బెల్ట్ షాపులకు మద్యం అమ్మకం నిషేధం, సిండికేట్ పై మండిపాటు.
- సాయంత్రం 4 నుండి రాత్రి 9 వరకే మద్యాన్ని విక్రయించాలి.
- ప్రజలను ఆరోగ్యవంతులుగా చెయ్యడం, మానవ జీవన ప్రమాణాలు పెంచడమే లక్ష్యం..
- బెల్ట్ షాపుల నిర్మూలన, మహిళా సాధికారతే మా ఉద్దేశ్యం.
- ఇబ్బంది పెట్టాలని కాదు, యువత మద్యం మత్తును వదిలి ఆర్థికంగా ఎదగాలన్నదే ముఖ్యం.
- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

2లో



తన మునుగోడు నియోజకవర్గంలో ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని, మత్తు బారిన ప్రాణాలు కోల్పోవద్దన్న లక్ష్యంతో, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. ప్రజల సంక్షేమం దృశ్యా, షరతులతో కూడిన వినతి పత్రాన్ని, నల్గొండ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కు, మునుగోడు నియోజకవర్గ ముఖ్య నాయకుల ద్వారా అందించారు.

# ప్రజలకు నష్టాన్ని కలిగించే ఏ చర్యనైనా ఉపేక్షించేది లేదు..



**నల్లగొండ నిఘా ప్రతినిధి( క్రైమ్ మిర్రర్)::** రాష్ట్రవ్యాప్తంగా నూతన వైన్ షాపులకు టెండర్ల ప్రక్రియ జరుగుతున్న నేపథ్యంలో, మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వైన్ షాపులకు టెండర్లు వేసే వారికి, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి, టెండర్లు వేసే వారికి సంచలనాత్మకమైన సూచనలు చేశారు. నియోజకవర్గంలో ఇప్పటికే విచ్చలవిడిగా మద్యం అందుబాటులో ఉన్న నేపథ్యంలో, బెల్ట్ షాపుల నిర్మూలననే ఉద్యమంగా చేపట్టి, గ్రామాలలో బెల్ట్ షాపులు లేకుండా చేసారు. వైన్స్ టెండర్లు వేస్తున్న నేపథ్యంలో మరో అడుగు ముందుకేసి, నూతన వైన్ షాపులను దక్కించుకుంటున్నవారికి ఆయన కొన్ని విన్నపాలు చేశారు. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా, వైన్ షాపులను దక్కించుకునే వారు.. ఊరి బయట మాత్రమే వైన్ షాపులను పెట్టుకోవాలని, సిట్టింగు లేకుండా చూసుకోవాలని, బెల్ట్ షాపులకు మద్యం విక్రయించొద్దని, వైన్ షాపుల యజమానులు సిండికేట్ గా మారవద్దని, మద్యాన్ని సాయంత్రం 4గంటల నుండి రాత్రి 9 గంటల వరకు మాత్రమే విక్రయించుకోవాలని సూచించారు. ఈ నిర్ణయం ఎవరిని ఇబ్బంది పెట్టడానికి కాదని, నియోజకవర్గ ప్రజలు యువత, మద్యం మత్తు వదిలి ఆర్థికంగా ఎదగాలనేది తన లక్ష్యమన్నారు. ఈ ప్రయత్నం వల్ల ప్రజల ఆరోగ్యం బాగుపడితే, వారి జీవన ప్రమాణాలు మెరుగు పడతాయని, ఇంట్లో యజమాని తాగకుండా ఉంటే మహిళలు ఆర్థికంగా సాధికారత సాధిస్తారని, అందుకే ఇటువంటి సూచనలు చేస్తున్నామన్నారు. తాను త్రాగుడికి వ్యతిరేకం కాదని, ఉదయం నుండి సాయంత్రం వరకు అదే పని మీద తాగుతూ, తాగుడుకు బానిసలుగా మారుతున్న విధానానికి వ్యతిరేకమన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు పనిచేసుకోవాలని, దాని తర్వాత తాగుడు గురించి ఆలోచించాలని మునుగోడు నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. గ్రామాలలో పర్యటిస్తున్న సందర్భంలో, యువత తాగుడుకు బానిసై విచక్షణారహితంగా ప్రవర్తించడం తాను చూశానని, ఎంతోమంది యువకులు 30 ఏళ్ల లోపు వారే తాగుడుకు బానిసై చనిపోతే, మహిళలు చిన్నతనంలోనే భర్తను కోల్పోయి, ఆ కుటుంబాలు రోడ్డు పాలవుతున్నాయని, తమ పిల్లలను పోషించడానికి వారు పడరాని పాట్లు పడుతున్న ఆవేదనలో నుండి వచ్చిన నిర్ణయమే, బెల్ట్ షాపుల నిర్మూలన, మద్యం షాపుల సమయపాలన మార్పు అన్నారు. గత పది సంవత్సరాలుగా గ్రామాలలో సామాజిక రుగ్మతగా మారిన, అధికమధ్యం సేవనాన్ని తగ్గించి, కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్న ప్రయత్నమే ఇదన్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పిలుపు మేరకు, సోమవారం మునుగోడు నియోజకవర్గంలోని, ముఖ్య నాయకులు నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ సూపర్ ఇండెంట్ కార్యాలయానికి చేరుకుని, మునుగోడు నియోజకవర్గంలో వైన్ షాప్ టెండర్లు వేసే వారికి గమనిక అంటూ, కొన్ని అంశాలతో కూడిన వినతి పత్రాన్ని ఎక్సైజ్ సూపరిండెంట్ కు అందించారు. వినతి పత్రం అందించిన వారిలో చండూరు, నాంపల్లి మండలాల ముఖ్య నాయకులు ఉన్నారు.

# బీఆర్ఎస్‌లో కష్టపడే కార్యకర్తలకు సముచిత స్థానం



నార్సింగి మున్సిపాలిటీలో ఎంఐఎం నుంచి బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు





**గండిపేట(క్రైం మిర్రర్):** బీఆర్ఎస్ పార్టీలో కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం దక్కుతుందని తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డిలు అన్నారు. నార్సింగి మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, మైనార్టీ విభాగం అధ్యక్షులు షేక్ ముక్తార్ పాషాల ఆధ్వర్యంలో ఎంఐఎం పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సబితాఇంద్రారెడ్డి, కార్తీక్‌రెడ్డిలు పార్టీలో చేరిన వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ కష్టపడే కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ విజయమే ప్రధాన లక్ష్యంగా పని చేయాలని కోరారు. ఎంఐఎం పార్టీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన వారిలో ఎంఐఎం పార్టీ అధ్యక్షులు మహ్మద్ హాజిక్, మహ్మద్ ఖాజాపాషా, అనీసాబేగం, ఆల్ నాజర్‌ఖాన్, మొహమ్మద్‌ఖయ్యూమ్ సాహెబ్, సమద్‌ఖాన్, అమీర్‌ఖాన్, మహ్మద్ అహ్మద్, ఫరీదాబేగం, సల్మాబేగం, షమీమ్‌బేగం, షాహే తదితరులున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు ముత్యాలు, గణేష్‌రెడ్డి, గణేష్‌ముదిరాజ్, శ్రీకాంత్‌రెడ్డి, గబ్బర్‌సింగ్, సంతోష్, చిరంజీవి, మల్లేష్, మహిపాల్, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మల్లికార్జుననగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా అడికే మహేందర్

**గండిపేట(క్రైం మిర్రర్):** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మిగూడ శ్రీ మల్లికార్జుననగర్‌లో అసోసియేషన్ సభ్యుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నికల అధికారి జి.ఆంజనేయులు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా డాక్టర్ అడికే మహేందర్, ఉపాధ్యక్షులుగా మనోహర్‌యాదవ్, కె.జ్ఞానేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా ఠాగూర్ మహేందర్‌సింగ్, కార్యదర్శిగా అడికే భరత్‌కుమార్, సంయుక్త కార్యదర్శిగా సోమ శేఖర్‌పాటిల్, కోశ్యాధికారిగా అంబదాస్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా కిషోర్‌సింగ్, ఠాకూర్ ప్రేమ్‌రాజ్, సలహాదారులుగా ఎంపీ మహేందర్, శరణప్ప, శీలం గోవర్ధన్, ఆదిత్య, రవీందర్, ఎలిశెట్టి రామకృష్ణ, యాదయ్యముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. మూడు సంవత్సరాల పాటు ఈ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బాధ్యతలు కొనసాగిస్తారని తెలిపారు.

## పోషణ మాసం - లో ప్రీ - స్కూల్ పిల్లలకు ఆటల పోటీలు, న్యూ హైస్కూల్ లో తినే ఆహారం మీ పెరుగుదల వ్యాస రచన పోటీలు....!ం

**(క్రైమ్ మిర్రర్)జగిత్యాల జిల్లా బ్యూరో :** చింతకుంటవాడ, ఖిలగడ్డ, గణేశ్నగర్ అంగన్వాడి కేంద్రాలలో పోషణ మాసంలో భాగంగా ప్రీస్కూల్ పిల్లలకు ఆటల పోటీలు సీడీపీవో గారి అద్వ్యరములో నిర్వహించి ఆకుల పైన నడవడం తాడు కింద దూరడం గీత పై నడవడం పిల్లలు బుట్టలో బంతి విసరడం లాంటి ఆటలు నిర్వహించడం జరిగినది దీనిలో భాగంగా పిల్లలకు శారీరక అభివృద్ధి మానసిక అభివృద్ధి, మెదో వికాస అభివృద్ధి,చిన్న కండర అభివృద్ధి,పెద్దకండరాల అభివృద్ధి మరియు పిల్లలు వారి వంతు వచ్చే వరకు వేచి చూడడం పిల్లలు కలిసి మెలిసి ఆడుకోవడం జరుగుతుంది పిల్లలు సంఘంలో భయము అనేది లేకుండా కలిసి ఉండడం నేర్చుకుంటారు ఏకాగ్రత వుంటుంది పిల్లలుఅలోచన శక్తి పెంచుకుంటారు శరీర దృఢత్వాన్ని కలిగి వుంటారు ఆటల వల్ల పిల్లలకు చాలా లాభాలు కలుగుతాయి అని చెప్పడం తల్లులకు చెప్పడం జరిగినది న్యూ హైస్కూల్ లో పిల్లలకు మీరు తినే ఆహారం మీ పెరుగుదల అనే అంశము పైన వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగినది వీరిలో ప్రథమ బహుమతిజూనేర 8వతరగతి రెండవ బహుమతి షెయిస్త సుల్తానా 8వ తరగతి ప్రధానోపాధ్యాయులు లక్మ రెడ్డి చేతుల మీదుగా ఇప్పించడం జరిగినది . ఈ కార్యక్రమంలో సిడిపిఓ మమత ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి మరియు వారి సిబ్బంది అంగన్వాడీ టీచర్స్ లక్ష్మి జ్యోతి ఇంద్రజ అరుణ అంగన్వాడి పిల్లలు తల్లిదండ్రులు స్కూల్ పిల్లలు పాల్గొనడం జరిగినది.



# కరణం వినోద్ కిషన్ ఆధ్వర్యంలో వివాహ పరిచయ వేదిక

**అందరికీ సమానత్వంలో వివాహాలు కావాలనేదే నా అభిప్రాయం**

**కరణం వినోద్ కిషన్**



**పరిగి (క్రైమ్ మిర్రర్):** నేటి ఆధునిక పరిస్థితుల్లో పెళ్లిళ్లు అనేటివి అతి కష్టమైన సమస్యగా మారిన తరుణంలో తన వంతు సహాయ సహకారాలు వివాహ పరిచయం అనే సంస్థ 2016 లో నెలకొల్పి నేటి వరకు ఎంతోమంది బ్రాహ్మణ కుటుంబాలకు చేయూతనిస్తూ ఉచిత సర్వీసు అందిస్తూ ప్రతిరోజు సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆరు గంటల వరకు ఎంతోమందికి వధువు మరియు వరుల వివరాలు అందిస్తూ తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాయలసీమ కర్ణాటక ప్రాంతాలలో తన సేవలు అందించామని కరణం వినోద్ కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు.. మన దేశంలోనే కాకుండా విదేశాలలో ఉన్న బ్రాహ్మణ కుటుంబాలకు సేవలు అందిస్తూ అందరి ఆదరణ పొందుతున్న సంస్థ వివాహ పరిచయం ఒకప్పుడు వివాహము అంటే చాలు ఐదు రోజుల పండుగ వాతావరణము ఉండేది నేటి ఆధునీకరణ జీవితంలో పల్లె విడిచి పట్టణం బట పట్టి ఒకరికి ఒకరు పరిచయాలు లేని జీవన ప్రయాణాలు చేస్తున్న తరుణంలో వివాహాలు అనేటి ఆలస్యంగా అవుతున్నాయి అని మనము గుర్తు చేసుకోవచ్చు. ఒకప్పుడు బంధాలు బంధుత్వాలు గ్రామాలు రాకపోకలు ఒక కుటుంబము ఇంకో కుటుంబంతో కలిసి మెలిసి ఉండడం ఉమ్మడి కుటుంబాలు గా ఉండడము ఎంతో మేలు గా ఉంటుండే కానీ నేడు అవి లేకపోవడం మూలంగా వివాహాలు అనేటివి కూడా ఆలస్యంగా అని వినోద్ కిషన్ అన్నారు. జీవితంలో ఉదయం నుండి రాత్రి వరకు జీవన విధానం అనేది ఒక మాదిరిగా తయారై మనము ఒక్కరికి ఒకరం కలవకపోవడం పరిచయాలు లేకపోవడం బంధువులు అనే వారు ఉన్నా వాళ్లతో మాట్లాడే సమయం లేకపోవడం ఉద్యోగ రీత్యా వ్యాపార రీత్యా తమ సమస్యల రీత్యా బంధాలు అనేటివి దూరం అవ్వడం కూడా వివాహాలు ఆలస్యంగా అవుతున్నాయి అందుకే తమదైన శైలిలో ఈ సేవా కార్యక్రమం నిర్వహించాలని వినోద్ కిషన్ తెలిపారు. వివాహాలు ఆలస్యంగా అవుతున్నాయి అంటే మరొక కారణము ఒకప్పటి కాలంలో వధూవరుల వయసు తేడా ఆరు ఏడు ఎనిమిది పది సంవత్సరాల తేడాతో కూడా వివాహాలు జరిగాయి కానీ నేడు అలా లేదు ఇది కూడా ఒక సమస్యగా తయారైంది ఇకపోతే పురోహితులకు చాలా కష్టంగానే ఉంది అలాగే డాక్టర్ చదువు చదివి ఎంతో మందికి సేవలు చేస్తున్న డాక్టర్ వధువులకు కూడా డాక్టర్ అబ్బాయిలు చాలా కష్టంగా మారింది ఏడు అడుగులు వేసి మాంగల్య ధారణతో ఒక జంటగా మారి అరుంధతి నక్షత్రంతో ప్రారంభమైనటువంటి జీవితం 100 సంవత్సరాలు ఆనందంగా ఉండాలి అని కోరుకునే సమయంలో ఒకరికి ఒకరు కూడా అర్థం చేసుకోకుండా కొన్ని సంబంధాలు విడిపోవడం కూడా జరుగుతుంది . ద్వితీయ వివాహాలు కూడా ఎక్కువగా పెరిగాయి వీటిని అన్నింటిని దృష్టిలో ఉంచుకొని కరణం వినోద్ కిషన్ సారథ్యంలో వివాహ పరిచయం అనే సంస్థ నెలకొల్పి బ్రాహ్మణ కుటుంబంలో తను ఒక బంధువుగా మారి వారి యొక్క ఆర్థిక స్థితి ప్రకారము వారికి కావలసిన వధువుల మరియు వరుల యొక్క తల్లిదండ్రులతో ప్రతినిత్యం అందుబాటులో ఉంటూ ఎక్కడ ఏ ప్రాంతము అయినా తాను ముందుండి ఎన్నో పెళ్లిళ్లు జరిపించి ఎంతోమంది బ్రాహ్మణ కుటుంబాల తల్లిదండ్రుల యొక్క మన్ననలు పొందుతూ వివాహ పరిచయం సంస్థ మన తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాయలసీమ కర్ణాటక ప్రాంతాలే కాకుండా విదేశాలలో కూడా విస్తరించి ప్రస్తుతము తన సంస్థ యొక్క సేవలను ఎనిమిది దేశాలకు కూడా అందించడము జరుగుతుంది అని కరణం వినోద్ కిషన్ వివాహ పరిచయం సంస్థ ఫౌండర్ తెలియచేయడం జరిగింది. వివాహ పరిచయం సంస్థలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అనుకునేవారు 8978463005 నంబర్ కి సంప్రదించాలని వినోద్ కిషన్ తెలిపారు.

# అకాల వర్షానికి కూలిన ఇల్లు

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండగ్రామపంచాయతీ పరిధిలోని మల్లెపల్లి మధిర గ్రామంలో నిరుపేద దళిత కుటుంబానికి చెందిన పల్లెర్ల సహదేవ్ స్వాతి ఇల్లు రాత్రి కురిసిన అకాల వర్షానికి కూలిపోవడం జరిగిందని కుటుంబ సభ్యులు ఎలాంటి ప్రమాదానికి గురికాకుండా చిన్నచిన్న గాయాలతో బయటపడ్డారని వెంటనే ప్రభుత్వం వారిని ఆదుకోవాలని వారికి తక్షణ సహాయం కింద ఇందిరమ్మ ఇల్లును నిర్మించి ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహులు డిమాండ్ చేశారు. కూలిన ఇంటిని పరిశీలించి కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం వారు మాట్లాడుతూ మండల అధికారులు వెంటనే స్పందించారని ప్రభుత్వానికి నివేదిక ఇచ్చి ఇల్లు లేకుండా నిరాశ్రయుడుగా మారిన సహదేవ స్వాతి కుటుంబానికి తక్షణ సహాయం కింద ఇందిరమ్మ ఇల్లును నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.



# ధనవంతులను చూసి ఆడంబరాలకు పోతున్న మధ్యతరగతి ప్రజలు



**సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్ 13(క్రైమ్ మిర్రర్)** వరకట్నాలను ప్రేరేపిస్తుంది ధనవంతుల కుటుంబాలే ఎక్కువ మొత్తంలో వరకట్నాలు తీసుకుంటుంది. సెలబ్రిటీసే మీది మాటకు వద్దంటూనే కట్నం తీసుకుంటుంది రాజకీయ నాయకులే చట్టాలను చుట్టంగా చేసుకొని కోట్లాంను కోట్లు వరకట్నాలు పుచ్చుకుంటున్న బడా బాబులు వరకట్నం చట్టాలను తుంగలో తొక్కి చోద్యం చూస్తున్నది. పాలకులు ధనవంతుల, సెలబ్రిటీస్, రాజకీయ నాయకుల కుటుంబాలు వరకట్నాల మీద అవగాహన కల్పించేది పోయి పైసల కోసం గడ్డి తింటున్నారు. వరకట్నాలు పెంచుకుంటూ పోతున్నారు పేదోళ్లను బెంబేలెత్తిస్తున్రు పేదోళ్లు బతకడానికి కష్టంగా ఉంటే ఇంకా పెళ్లిళ్లు చేయాలంటే తలపానం తోకకు వస్తుంది. పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్టు మిమ్మల్ని చూసి పేదోళ్లు దిగులు చెందుతున్రు మిమ్మల్ని చూసి పేదోళ్లు ఆదర్శంగా తీసుకోవాలే గాని స్ఫూర్తిగా చెప్పుకోవాలే గాని దడ పుట్టించేల వ్యవహరిస్తున్నారు అందరి సంపద మీరే దోచుకొని తింటున్నట్టు ఉంది. స్థాయికి మించి ఆస్తులు అంతస్తులు ఐశ్వర్యం ఎక్కడి నుంచి వస్తుంది ఈ ధనం ఏం చేస్తే వస్తుంది ఈ ఐశ్వర్యం ప్రస్తుత కాలానికి సామాన్యులు భూమి ప్లాటు కొనేటట్టు లేదు బంగారం కొనేటట్టు లేదు ఇంకా పిల్ల పెళ్లి చేయాలంటే అవయవాలు అమ్ముకోవాలనెమో.



# ఆర్థిక సహాయం అందజేత

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన పల్లపు శీను కుమారుడు పల్లపు అజయ్ హయత్ నగర్ హాస్పిటల్ లో బ్రెయిన్ సర్జరీ కావడం వలన చికిత్స పొందుతూ రెండు నెలలుగా హాస్పటల్లో చికిత్స పొందుతూమరణించారు,వారి యొక్క కుటుంబ సభ్యులకి ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో 5,000/వేల రూపాయలు ఆర్థిక సహాయంఅందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువత ఏ జే ఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పోషణ మాసం కార్యక్రమం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామం పరిధిలోని ఐ సి డి ఎస్ ఎ సి డిపో వెంకటమ్మ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ వెంకటమ్మ మాట్లాడుతూ సమ భావన సంఘాల మహిళా గ్రూపులకు మహిళలకు జడ్పీహెచ్ఎస్ స్కూల్ కిశోర బాలికలకు స్త్రీలకు చాలా శక్తి అవసరం ఎక్కువ రక్తహీనత బాధపడుతుంటారు విటమిన్స్ లోపాలకు గురి అవుతారు వీరు ప్రతినిత్యం పౌష్టికాహారం తీసుకొని సంపూర్ణమైన ఆహారం ఆకుకూరలు పాలు గుడ్లు మొలకెత్తిన గింజలు తృణధాన్యాలు మిల్లెట్స్ (ఆర్గానిక్) మందులు లేకుండా పెరటి తోటలోపండించిన పంటలు తో వచ్చిన కూరగాయలు ఆకుకూరలు తీగగాల్సిన కాయగూరలు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహార పదార్థ ప్రతినిత్యం మనం తీసుకునే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవనశైలి ముందుకు సాగాలని అవగాహన కల్పించడం జరిగింది జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్లో పిల్లలకు వ్యాసరచన పోటీ నిర్వహించడం జరిగింది గర్భిణీ స్త్రీలకు బాలింతలకు కూడా అంగన్వాడీలో అందించే పౌష్టికాహారం బాలామృతం ఆరోగ్యలక్ష్మిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని ఆ ప్లాస్టిక్ వలన క్యాన్సర్ భారీ నా పడడం జరుగుతుంది కాబట్టి జ్యూట్ బ్యాగులను ఉపయోగించాలని అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ సునీత అంగన్వాడి టీచర్లు ఇందిరా బురుగు అరుణ స మాక్య సిసి వి వో జ్యోతి భాగ్య చామంతి ఆశ కార్యకర్త రజిత శిరీష మహిళలు పాల్గొన్నారు





## అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెలువర్తి సెక్టార్ గోపరాజుపల్లి అంగన్వాడి కేంద్రంలో సోమవారం పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు సీమంతం,మూడు సంవత్సరముల పిల్లలకుఅక్షరాభ్యాసం,ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన చేశారు.సూపర్వైజర్ బాలమణి తల్లులను ఉద్దేశించి పోషకాహారం గురించి వివరించారు. ఆకుకూరలు పండ్లు కూరగాయలు పప్పు ధాన్యాలు నువ్వులు బెల్లం వంటివి రోజువారి ఆహారంలో చేర్చుకోవాలని చక్కెర, నూనె వాడకాన్ని తగ్గించి ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఒ, సూపర్వైజర్, అంగన్వాడీ టీచర్ సలిగంజి,మణెమ్మ,పంచాయతీ సెక్రటరీనవనీత,ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,ఆశా వర్కర్ నీరజ,తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే కుంభం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణంలోని మధిర మల్లేపల్లిలో పల్లెర్ల సహదేవ్ కు చెందిన ఇల్లు రాత్రి కురిసిన అకాల వర్షంతో పూర్తిగా కూలిపోయినది.ఆ సమయంలో ఇంట్లో నుండి బయటికి రావడంతో ప్రమాదం తప్పింది.ఆఇంటిని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సోమవారం రోజు పరిశీలించి ఆ కుటుంబానికి 25,000/ఇరవై అయిదు రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఇల్లు కూలిపోయి నిరాశ్రయులైన పల్లెర్ల సహదేవ్ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తామని హామీ ఇచ్చారు.ప్రభుత్వం నుండి రావలసిన ఆర్థిక సహాయం అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వీధి కుక్కల దాడిలో 30 మేకలు మృతి

**క్రైమ్ మిర్రర్ (మొయినాబాద్) అక్టోబర్ 13:** వీధి కుక్కల దాడిలో 30కి పైగా మేకలు మృతి చెందిన సంఘటన మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని అజిత్ నగర్ లో చోటుచేసుకుంది. అజిత్ నగర్ కు చెందిన బొంతల రాజు యాదవ్ వద్ద 30 కి పైగా మేకలు, గొర్రెలు ఉన్నాయి. రోజు మాదిరిగా ఆదివారం కూడ బొంతల రాజు తన వద్ద ఉన్న మేకలను, గొర్రెలను మేతకు తీసుకువెళ్ళాడు. సాయంత్రం తిరిగి వాటిని తన పొలం వద్ద దొడ్డిలో కట్టేసి ఇంటికి వెళ్ళాడు. వీధి కుక్కలు ఒక్కసారిగా మేకలపై మరియు గొర్రెల పై దాడి చేసాయి. ఈ దాడిలో 30 కి పైగా మేకలు మృతి చెందాయి. సోమవారం ఉదయం బొంతల రాజు తన పొలం వద్దకు వెళ్లి మరణించిన మేకలను చూసి లబోదిబోమని ఏడుస్తూ ఈ మేకలతోని గొర్రెలతోని మా కుటుంబ జీవనాధారం సాగేదని బోరు నా విలపించాడు. ఇది గమనించిన గ్రామస్తులు బాధితుడిని ఓదారుస్తూ మున్సిపల్ అధికారులకు సమాచారం అందించారు. అధికారులు స్పందించి వెంటనే సంఘటన గురించి వివరాలు



తెలుసుకొని వీధి కుక్కల నియంత్రణకై చర్యలు చేపట్టారు . మేకల కాపరి బొంతల రాజు యాదవ్ ను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# గర్భవతులు బాలింతలు పౌష్టికారమైన ఆహారాన్ని తీసుకోవాలి

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని అంగన్వాడి 3 వ కేంద్రంలో నిర్వహించిన పోషక మహోత్సవ కార్యక్రమానికి ఐ సి డి ఎస్ రామన్నపేట ప్రాజెక్టు అధికారి వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు తప్పకుండా పౌష్టికరమైన ఆహారాన్ని, తీసుకోవాలని గర్భవతులు బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆమె వారికి వివరించారు. అదేవిధంగా కిశోర బాలికలు తల్లులకు పోషణ ఆహారం ఆరోగ్యం ఇంకా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత గురించి ఆమె అవగాహన కల్పించారు అలాగే గర్భవతులు గర్భం దాల్చినప్పటి నుండి 1000 రోజుల వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల సిడిపిఓ వెంకటరమణ వివరించారు తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవని ప్రతి ఒక్కరు తల్లిపాలు మాత్రమే పట్టించాలి ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వలిగొండ సెక్టార్ సూపర్వైజర్ జి ధనమ్మ



అంగన్వాడి టీచర్లు పంజాల పద్మావతి రాపోలు సునీత వసంత బొడిగె బాలవిజయ ఉపేంద్ర సోమేశ్వరి సబిత నాగమణి పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.

# అన్నీ అక్రమాలే...అవకతవకలే, సంఘం చెల్లదు



**బాలానగర్, అక్టోబర్ 13 (క్రైమ్ మిర్రర్) :** చిత్తారమ్మ డబుల్ బెడ్ రూమ్ సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన సంఘం చెల్లదని, ఇందులో జరిగినవి బయటపెడతానని, అవకతవకలన్నీ ప్రతీ పైసాకు లెక్క చెప్పాల్సిన అవసరం ఉందని, అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టరీత్య చర్యలకు పోలీసుకు సిఫారసు చేస్తామని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కో ఆపరేటివ్ సొసైటీ జిల్లా అధికారి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఆయన అధికారుల బృందంతో బాలానగర్ డివిజన్ లోని చిత్తారమ్మ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయానికి వెళ్లి డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రతీ లబ్ధిదారుడిని అందరు సమక్షంలోనే విధిగా అన్ని విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 108 మందికి చిత్తారమ్మ బస్తీలో అప్పటి ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇవ్వడం జరిగిందని, లబ్ధిదారులంతా మహిళలే అన్నారు. కానీ ఇక్కడ ఏర్పడిన సంఘంలో లబ్ధిదారుల భర్తలు సభ్యులుగా ఉండటం ఎంతో ఆశ్చర్యానికి గురయ్యానని, ఇది సరికాదని స్పష్టం చేశారు. ఇక్కడి విషయాలను అన్నింటిని స్పష్టంగా పరిశీలించడం జరిగిందని, ఇది అంతా తూచ్ అని, చట్ట విరుద్ధమని అన్నారు. దీపావళి పండగ తర్వాత కొత్తగా కో ఆపరేటివ్ సొసైటీని ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చిత్తారమ్మ డబుల్ బెడ్ రూం ఇళ్లలో అనేక సమస్యలు ఉన్నాయని ఎవరూ పట్టించుకోవడం లేదని చెప్పారు. తాజ్ బేకరి ఏర్పాటు చట్ట విరుద్ధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సభ్యులు ఎవరికీ తెలియకుండా దొంగ చాటుగా తీర్మానం చేసి ఏర్పాటు చేశారని తీవ్రంగా విమర్శించారు. తాజ్ బేకరిని అమ్ముకున్నారని ఆరోపించారు. హైడ్రా అధికారులకు చెప్పి తాజ్ బేకరిని తొలగించాలని కోరారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో షట్టర్లు కేటాయింపు, లిఫ్ట్ మెయింటెనెన్స్ పట్ల జరిగిన ఒప్పందాలను బయట పెట్టాలని కోరారు. 2020 నుండి ఇప్పటి వరకు ఎన్నికలు జరగలేదని చెప్పారు. అక్రమంగా ఏర్పాటు చేసిన సంఘంలో అన్నీ అవకతవకలు జరుగుతున్నాయని చెప్పారు. సెల్లార్ లో విపరీతమైన దోమలు, పంది కొక్కులు తాండవం చేస్తూ వాహనాల వైర్లను కొరికి వేస్తున్నాయని చెప్పారు. తాజ్ బేకరికి ఇచిన బాత్ రూమ్లను అపరిశుభ్రంగా ఉంచడం స్థానికంగా రోగాలకు దారి తీస్తున్నాయని చెప్పారు.

# రాబోయే టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేసేలా ఏటిసి ఏర్పాటు.

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి )అక్టోబర్ 13:** ఖమ్మం రాబోయే టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేసేలా ఏ.టి.సి. ని ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రివర్యులు, సోమవారం ఖమ్మం నగరంలోని ప్రభుత్వ ఐటిఐ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు దక్కాలంటే రొటీన్ గా ఉన్న ఐటిఐ కోర్సులు కాకుండా ప్రస్తుత పరిశ్రమల అవసరాల ప్రకారం నైపుణ్య కోర్సులను డిజైన్ చేయించి ఆధునిక సాంకేతిక కేంద్రాల ద్వారా అందించడం జరుగుతుందని అన్నారు. రాబోయే 5 నుంచి 10 సంవత్సరాల వరకు ప్రపంచీకరణలో జరిగే మార్పులకు అనుగుణంగా ఏటీసీ కోర్సులు డిజైన్ చేయడం జరిగిందని అన్నారు. ప్రపంచంలో మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా మన యువతను సిద్ధం చేయాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు. ఆధునిక సాంకేతిక కేంద్రంలో అందించే కోర్సులను పూర్తి చేసే ముందే విద్యార్థులకు ఉపాధి అవకాశాలు లభించేలా టాటా సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని అన్నారు. నిర్వీర్యమైన ఐటిఐలను యువత కు ఉపయోగపడే విధంగా ప్రస్తుత టెక్నాలజీకి అనుగుణంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం తీర్చిదిద్దిందని అన్నారు.యువతకు ప్రపంచంలో ఎక్కడైనా బ్రతికే శక్తి సామర్థ్యాలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్కిల్ డెవలప్మెంట్ కు ప్రాధాన్యత కల్పించారని అన్నారు. ప్రస్తుతం ఏసీ లకు చాలా డిమాండ్ ఉందని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వైపు ప్రపంచం చూస్తుందని, దానికి సంబంధించిన మెకానిక్స్ లో మనం నిష్ణాతులం కావాలని మంత్రి అన్నారు. రాబోయే సాంకేతికతకు మన యువతను సిద్ధం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. యువత ఉపాధి కోసం చూడకుండా నైపుణ్యం సంపాదిస్తే పరిశ్రమలు మన వెంట వచ్చి మంచి వేతనాలు అందించి ఉపాధి కల్పిస్తారని మంత్రి తెలిపారు. ప్రస్తుత ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు డిమాండ్ తగ్గిపోయిందని, అక్కడ ప్రాక్టికల్స్ పరిజ్ఞానం తక్కువగా ఉండటం, కోర్సులు అప్ డేట్ కాకపోవడం వల్ల బీటెక్ చదివినా కూడా ప్రస్తుత పరిశ్రమల అవసరాలకు సరిపోవడం లేదని మంత్రి తెలిపారు. నిరుద్యోగ యువతకు మంచి నైపుణ్యాలు అందించాలని లక్ష్యంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో ఖమ్మం, మణుగూరు, భద్రాచలం, కొత్తగూడెం ప్రాంతాలలో 4 ఏ.టి.సి. లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఉన్న పరిశ్రమలకు అవసరమైన ఉపాధి ట్రైనింగ్ శిక్షణ విద్యార్థులకు అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఏటీసీ కేంద్రంలో ఉన్న కోర్సుల ద్వారా ప్రపంచంలో ఎటువంటి అవకాశాలు అందుబాటులో ఉంటాయో విద్యార్థులకు వివరించేలా డిస్ ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఇంజనీరింగ్ కోర్సుల కన్నా మెరుగైన నైపుణ్య కోర్సులు ఏటిసిలో అందుబాటులో ఉన్నాయని, వీటిని విద్యార్థులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ను నేడు ప్రారంభం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని, భవిష్యత్తు పరిశ్రమల డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని ఏ.టి.సి. కోర్సులను ప్రభుత్వం డిజైన్ చేసిందని అన్నారు. రంగారెడ్డి జిల్లాలో ఫాక్స్ కాన్ ఇయిర్ పాడ్స్ ఉత్పత్తి పరిశ్రమ ఉందని, మన ఏ.టీ.సి. లో రోబోటిక్స్ పూర్తిచేసే విద్యార్థులకు అటువంటి పరిశ్రమలో మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ప్రభుత్వం పెద్ద ఎత్తున ఎలక్ట్రికల్ వాహనాలను ప్రోత్సహిస్తుందని, దాని నిర్వహణ, మరమ్మత్తుల కొరకు ప్రత్యేక కోర్స్ అందిస్తున్నామని తెలిపారు. ఏటీసి లో అందించే కోర్సులలో విద్యార్థులు నిష్ణాతులుగా తయారు కావాలని, మన దగ్గర సర్టిఫికెట్ ఉంటే ఉద్యోగాలు రావని నిజంగా నైపుణ్యం ఉన్నప్పుడు ఉపాధి అవకాశాలు అందుతాయని, దీనిని ప్రతి ఒక్క విద్యార్థి గుర్తు పెట్టుకోవాలని అన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ కూడా సేవారంగం ప్రాధాన్యత నుంచి ఉత్పత్తి రంగం వైపు ప్రయాణం కొనసాగిస్తుందని కలెక్టర్ తెలిపారు. ప్రపంచానికి ఉత్పత్తి కేంద్రంగా భారతదేశం ఆవిర్భిస్తుందని, ఎప్పటికప్పుడు లభించే అవకాశాలను అందిపుచ్చుకునేలా మనం తయారు కావాలని కలెక్టర్ సూచించారు. ఎలక్ట్రిక్ వాహనాల ఉత్పత్తి మన రాష్ట్రంలో పెరుగుతుందని, ఈ రంగం వైపు యువత దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఏటిసి ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాస చారి, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కార్మిక శాఖ సహాయ కమీషనర్ కృష్ణవేణి, స్థానిక కార్పొరేటర్ సత్యనారాయణ, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

**ఏఐసీసీ ఆధ్వర్యంలో నిజామాబాదులో జిల్లా అధ్యక్షుల నియామకంలో భాగంగా ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి (బాలాపూర్ క్రైమ్ మిర్రర్)**




# మునుగోడులో నెలకొన్న సమస్యలపై కలెక్టర్ కు ఫిర్యాదు

**సమస్యలు పరిష్కరించాలని డి ఎల్పిఓ కు ఆదేశం**

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండల కేంద్రంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి కి వినతి పత్రం అందజేశారు..స్పందించిన కలెక్టర్ డిఎల్పిఓ కు సమస్యలు వెంటజ్ పరిష్కరించాలని ఆదేశించారు.. గ్రామపంచాయతీ పరిధిలోని 1, 8, 9, 10, 13వ వార్డులో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి.1 వ వార్డులో ప్రధాన రహదారి వెంట కంపచెట్లు పూర్తిగా నిండుకొని ఉండి, చెత్త చెదారంతో కూడుకొని దుర్గంధం వాసన వస్తుంది. కుక్కల బెడద ఒకవైపు క్రిమి కీటకాల భయం మరో వైపు ప్రజలు వణుకుతున్నారు.. గ్రామపంచాయతీ పరిధిలో నెలకొన్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. జాతీయ మాల మహానాడు నాయకులు బెల్లపు బాల శివరాజ్, బొల్లు సైదులు పాల్గొన్నారు.





# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే మందుల సామేల్

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్) :** మండల కేంద్రంలోని మినీ స్టేడియంలో ఐకేపీ ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యమని, ప్రతి ఒక్క రైతు కష్టానికి తగిన న్యాయం జరగాలని ఆయన అన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు క్వింటాకు 2389 రూపాయల మద్దతు ధర లభిస్తుందని తెలిపారు. ప్రభుత్వము ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని అమ్ముకోవాలని, దళారులకు అమ్మి మోసపోవద్దని తెలిపారు. రైతులు సమయానికి ధాన్యం తూకం వేసి చెల్లింపులు పొందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, విశ్రాంతి సదుపాయాలు, తూకం యంత్రాలు, గోనె సంచులు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఏసీఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి,ఏపిఎం వెంకట్ రెడ్డి, ఏఈవో జానయ్య,పసుల అశోక్ యాదవ్,బద్దం ఉదయ్,బండపెల్లి గీత, భాగ్యలక్ష్మి ,సాబాది వాసు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అమ్మాలంటే టపాకాయలు....

# తప్పకుండా తీసుకోవాలి లైసెన్సులు

**మొయినాబాద్ పోలీస్ శాఖ.**

**క్రైమ్ మిర్రర్ (మొయినాబాద్) అక్టోబర్ 13.** మొయినాబాద్ మున్సిపల్, మండలంలోని ప్రజలకు తెలియజేయునది ఏమనగా రానున్న దీపావళి పండుగ (2025) సందర్భంగా టపాకాయలు అమ్ముకునే వారు ముందుగా లైసెన్సులు తప్పకుండా తీసుకోవాలని సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని మొయినాబాద్ పోలీస్ శాఖ వారు తెలియజేశారు. ఎటువంటి అనుమతులు లేకుండా టపాకాయలు నిల్వచేసిన, రహస్యంగా అమ్మకాలు జరిపిన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకొనబడును. టపాకాయల షాపులు నిర్వహించేవారు (16-10-2025) లోపు తప్పనిసరిగా ఆన్లైన్లో అనుమతులు దరఖాస్తు చేసుకొనవలెను. ప్రమాణాల ప్రకారం నిబంధనలు పాటించని లైసెన్సులు రద్దు చేయబడుతాయి. 16 అక్టోబర్ 2025 తర్వాత దరఖాస్తు చేసిన లైసెన్సులు ఏ కారణం చేతనైనా తిరస్కరించబడవచ్చు. కావున తగిన పత్రాలతో సమయానుకూలంగా లైసెన్స్ కొరకు దరఖాస్తు చేసుకోవాలి. తాత్కాలిక లైసెన్సుల అనుమతి ప్రాసెస్ పారదర్శకత కోసం మొత్తం ప్రక్రియ ఆన్లైన్ విధానం లో నిర్వహించబడుతుంది గమనిక:టపాకాయలు అమ్మకానికి ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనలను, పర్యావరణ పరిరక్షణ మార్గదర్శకాలు పాటించడం తప్పనిసరి. మరిన్ని వివరాలకు మొయినాబాద్ పోలీస్ స్టేషన్ ను సంప్రదించండి.

# కులవివక్షతలో భాగంగానే ప్రధాన న్యాయమూర్తి పై దాడి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని రిటైర్డ్ శాస్త్రవేత్త రాజేశ్వరరావు అన్నారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెల్లగూడలో ఉన్న సమతా భవన్ లో సీజేపై జరిగిన దాడికి నిరసనగా రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి న్యాయవాదులు, డిప్యూటీ కలెక్టర్స్, ప్రొఫెసర్లు, అధ్యాపకులు, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు, జర్నలిస్టులు హాజరై దాడిని ఖండించారు. ప్రజాస్వామ్య దేశంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి పై జరిగిన దాడిని భారత రాజ్యాంగంపై జరిగినట్టుగానే భావించవలసి వస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సీజేకే రక్షణ లేకపోతే ఇక సాధారణ ప్రజల పరిస్థితి ఏమిటని వారు ప్రశ్నించారు. ఈ దాడి వెనకాల మతోన్మాదుల కుట్ర ఉందన్నారు. కులం పేరుతో మతం పేరుతో దళిత బహుజనులను వివక్షతకు గురి చేస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో నిత్యం ఏదో ఒకచోట బలహీన వర్గాలపై దాడులు జరుగుతూనే ఉన్నాయని వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ దాడులను ఎదుర్కోవడానికి దళిత బహుజన సంఘాలన్నీ, వామపక్ష ఉద్యమ శక్తులు ఐక్య సంఘటనలు కట్టవలసిన అవసరం ఉందన్నారు.



సీజేపై జరిగిన దాడి ప్రజాస్వామ్యం మీద జరిగినట్టుగానే పరిగణించాలన్నారు. ఈ దాడిని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించవలసిన అవసరముందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ సంఘటనపై స్పందించాలన్నారు. దేశంలో దళితులపై ఇంకా వివక్షత కొనసాగుతూనే ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన దళిత జాతికి మాత్రం అంటరానితనం పోలేదన్నారు. అంటరానితనం పైన పోరాడవలసిన అవసరం ఉందని తెలిపారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయి పై దాడి హేయమైన చర్య

- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నల్ల జెండాలతో నిరసన
- ఢిల్లీ పోలీసు యంత్రాంగం వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలి
- కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించిన ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ



**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 13:** సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయిపై దాడిని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సంగారెడ్డిలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి వి.ఎస్. రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ సంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయిపై జరిగిన దాడిని నిరసిస్తూ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నల్లజెండాలతో భారీ నిరసన ధర్నా నిర్వహించారు. నిరసనకారులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ క్రింది డిమాండ్లను సమర్పించారు 1. దాడికి పాల్పడిన వ్యక్తిపై తక్షణమే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి. 2. దాడికి వెనుక ఉన్న శక్తులను గుర్తించి, వారికి శిక్షలు పడేలా సమగ్రమైన దర్యాప్తు జరిపించాలి. 3. దర్యాప్తు కోసం సుప్రీం కోర్టులో అనుభవం కలిగిన, ప్రజాస్వామిక దృక్పథం కలిగిన రిటైర్డు జడ్జీలను నియమించాలి. 4. ఇలాంటి ఘటనలు ఉన్నత న్యాయవ్యవస్థల్లో పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలి. ఈ డిమాండ్లను తక్షణమే పరిగణనలోకి తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం అనంతరం కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో పలువురు ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్పీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎంఎస్పీ జిల్లా సీనియర్ నాయకులు ఫాటోళ్ల వెంకటేష్, నల్లోల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి, రవి మాదిగబిఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు, వెలిమల ప్రమోద్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, కృసారం నటరాజ్ మాదిగ ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి, దండు జయరాజ్ మాదిగ ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు, బండ రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి, మాస్కురి సాయిలు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి, కోలుకుంద మోహన్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి, కొంగేరి కృష్ణ మాదిగ ఎంఎస్పీ నాయకులు, జంగం విజయ్ ప్రసాద్ మాదిగ ఎమ్మార్పీఎస్ మునిపల్లి మండల కన్వీనర్, కందుకూరు యేసయ్య మాదిగ, బందెల రవికుమార్ మాదిగ, రాజేందర్ మాదిగ, దుర్గాదాస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.





# సిపిఆర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- జిల్లా అధికారులకు నిర్వహించిన సిపిఆర్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్) అక్టోబర్ 13:** సిపిఆర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారులకు సోమవారం నిర్వహించిన సిపిఆర్ అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సమాజంలో ఇటీవల కాలంలో హర్ట్ ఎటాక్ వల్ల చాలా మంది మరణిస్తున్నారని, హర్ట్ ఎటాక్ వచ్చిన వెంటనే సిపిఆర్ చేయడం వల్ల మనిషి ప్రాణాలు కాపాడేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. సిపిఆర్ చేసేందుకు వైద్య రంగంలో ఎటువంటి అనుభవం అవసరం లేదని, సాధారణ మనుషులు కూడా సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ సిపిఆర్ ప్రక్రియపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. గోల్డెన్ అవర్ లో సిపిఆర్ చేయడం వల్ల ప్రాణాలు కాపాడ గలుగుతామని అన్నారు. మనిషి ఎప్పుడైనా స్పృహ కోల్పోతే వెంటనే సిపిఆర్ చేయాలని కలెక్టర్ సూచించారు. సిపిఆర్ ఒక లైఫ్ స్కిల్ అని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తెలుసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, డిప్యూటీ డిఎం. అండ్ హెచ్ఓ చందూ నాయక్, ప్రోగ్రాం అధికారి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిషాన్ పటేల్ కు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సర్టిఫికెట్ ప్రధానం



**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 13(క్రైమ్ మిర్రర్):** టి.టి.టి.డబ్ల్యూ.ఎన్ 247 బ్యాచ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ లో యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ జిషన్ అలీ పటేల్ కి ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సర్టిఫైడ్ ట్రైనర్ సర్టిఫికెట్ ని హైదరాబాదులోని కత్రియ హోటల్ లో సమావేశం ఏర్పాటు చేసి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రఖ్యాత మోటివేషనల్ స్పీకర్ శ్రీ గంప నాగేశ్వరరావు, కే.మాధవి, రామచంద్రుడు, ఎల్.రమేష్ ఇంచార్జ్ పరమేష్ పర్వతం విచ్చేసి వారి చేతుల మీదగా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా తులసి కృష్ణ, ఉమర్ మాట్లాడుతూ ట్రైనింగ్ సమయంలో జిషాన్ పటేల్ చూపించిన అద్భుతమైన నాయకత్వం నైపుణ్యం కమ్యూనికేషన్ స్కిల్స్ సానుకుల దృక్పథం అందర్నీ ఎంతగానో ఆకట్టుకున్నదని అనేక మందికి ప్రేరణంగా నిలవాలని ఆకర్షించారు

# పోలీస్ గ్రీవెన్స్ డేలో పలు ఫిర్యాదుల పరిశీలన.

**త్వరగతన సత్వర న్యాయం చెయ్యాలి -జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.**



**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే, పోలీస్ గ్రీవెన్స్ డే లో భాగంగా, సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి, తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి, బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి, వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి, వేగంగా స్పందించి చట్టపరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.

## మణికొండలో సోమాస్ఫిట్ ఓపెన్ తైక్వాండో ఛాంపియన్‌షిప్-2025 పోటీలు




గండిపేట(క్రైం మిర్రర్): మణికొండ మున్సిపాలిటీ సుందర్ గార్డెన్స్‌లో సోమాస్ఫిట్ అకాడమీ ఆధ్వర్యంలో మూడవ ఓపెన్ తైక్వాండో ఛాంపియన్‌షిప్%-%2025 పోటీలను వ్యవస్థాపకులు విజయ్‌కుమార్ సోమ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఛాంపియన్‌షిప్‌లో మొత్తం 370 మంది క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను చాటారు. తైక్వాండో ద్వారా యువత తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడంతో పాటు అంతర్జాతీయ స్థాయికి ఎదగడానికి ఇది మంచి వేదిక అని తెలిపారు. అలాగే తైక్వాండో కేవలం క్రీడ మాత్రమే కాకుండా సెల్ఫ్ డిఫెన్స్( ఆత్మరక్షణ), ఫిట్‌నెస్ కోసం అత్యుత్తమ మార్గమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చీఫ్ గ్రాండ్ మాస్టర్ జయంత్‌రెడ్డి హాజరై తైక్వాండో పోటీలలో పాల్గొన్న క్రీడాకారులను అభినందించారు. అలాగే ఆటల పోటీలకు ప్రత్యేక అతిథులుగా సురేష్ దరెల్లి, మల్లిక్, మోహిన్, హనుమంతు, ఛాంపియన్‌షిప్ కోచ్‌లుగా రాజు, విశాల్, జైరామ్ తదితరులు పాల్గొన్నారు.



## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్

**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 13(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల జనగాం గ్రామానికి చెందిన ఒర్సు దశరథ,కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్,తక్షణ సహాయంగా ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు.ఈ నేపధ్యం లో నేడు మృతుని కుమార్తె గంగోత్రి భవిష్యత్తు కోసం ప్రతి నెల 3000/ వేల రూపాయలు పోస్ట్ ఆఫీస్ నందు డిపాజిట్ చేయనున్నారు.అదేవిధంగా అమ్మాయి భవిష్యత్తు కు పూర్తి బాధ్యత తమదేనని ఈ ఎల్ వి ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ సభ్యులు,గ్రామస్తులు అభిమానులు, తదితరులు,పాల్గొన్నారు.



## ఉపాధి హామిపై విస్తృత సామాజిక తనిఖీలు

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మండలంలో జరిగిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా, జరిగిన పనులపై సామాజిక తనిఖీ బృందాలు విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. డోర్ టూ డోర్ విజిట్ తో పాటు, క్షేత్రస్థాయిలో జరిగిన పనులను చూసి, మరోసారి కొలతలు రికార్డ్ చేసుకొని, చెల్లించిన వేతనాలకు సరిచూస్తున్నారు. జరిగిన పనుల ఉపయోగాలను, వాటి ఉద్దేశ్యాలను పరిశీలిస్తూ, కూలీలతో మాట్లాడుతూ జరిగిన పనులపై ఆరా తీస్తున్నారు. చెల్లించిన వేతనాలు కూలీలకు సక్రమంగా, సకాలంలో అందుతున్నాయా అనే కోణంలో విచారిస్తున్నారు. వాల్ పెయింటింగ్ ద్వారా, పథకం ఉద్దేశ్యం, కూలీల హక్కులను ఆయా చోట్ల రాస్తున్నారు. వార్డుల వారిగా వార్డు సభలు పెట్టడమే కాకుండా, తుది నివేదికను తయారు చేసి గ్రామ సభల ద్వారా జరిగిన పొరపాట్లు, అవినీతిని బహిర్గతం చేస్తూ, అట్టి నివేదికను ప్రజావేదికకు సిద్ధం చేస్తున్నారు. ఈ నెల 16న ప్రిసైడింగ్ అధికారి ముందు గ్రామాల వారిగా, రిపోర్ట్ లను అందించనున్నారు. ఎప్పిఎం వేణు ఆధ్వర్యంలో, ఎస్ఆర్పి చిన్నకేశవులు, ఇంచార్జ్ రంజిత్ ల పర్యవేక్షణలో తనిఖీ ప్రక్రియ కొనసాగుతుంది..






## గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం పై అవగాహన సదస్సు

**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 13(క్రైమ్ మిర్రర్):** :యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో పోషణ మాసం సందర్భంగా మహిళలు పిల్లలలో పౌష్టిక ఆహార లోపాన్ని నివారించే లక్ష్యంతో ప్రత్యేక అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ కె.శ్రీదేవి, డాక్టర్ జ్యోష్ణ,సూపవైజర్ వరలక్ష్మి విచ్చేసి మాట్లాడుతూ గర్భధారణ సమయంలో శిశువులకు తీసుకోవలసిన సమతుల్య ఆహారం గురించి వివరించి పౌష్టిక ఆహార కిట్ల వినియోగాన్ని ప్రోత్సహించారు. అనంతరం స్థానిక మహిళలలో ఆరోగ్యం, పారిశుద్ధ పద్ధతులపై మరింత అవగాహన కల్పించారు. పౌష్టిక ఆహారం తీసుకోవడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలు రక్తహీనత నివారణ మార్గాలపై వివరించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఎన్.ఎం మేరీ అలాగే అంగన్వాడి టీచర్లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్టంలో మద్యం నిషేధించాలి :డాక్టర్ శివ ప్రసాద్



**యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 13(క్రైమ్ మిర్రర్):** తెలంగాణలోని ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలు,యువత మద్యాన్ని ఎక్కువ సేవిస్తూ వారి ప్రాణాలే కాకుండా ,వారి కుటుంబాలను వీధిన పడవేయడం బాధకరమని సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ శివ ప్రసాద్ అన్నారు . రాష్టం లో దశల వారీగా పూర్తిగా మద్యం నిషేధించి,ప్రజల భవిష్యత్తును కాపాడాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు.తద్వారా క్రైమ్ రేటు, ప్రజల ఆరోగ్య మరియు ఆర్థిక స్థితి గతులు మెరుగుపడుతాయని అన్నారు

## దాన్యం మొత్తాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

**మద్దిరాల క్రైమ్ మిర్రర్** తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండల కేంద్రంలో సంఘ బంధం టు ధాన్యం కొలవును సెంటర్ ను ప్రారంభించడం జరిగింది. రైతుకు ఎలాంటి అవకతవకులు వచ్చిన టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయగలరు అలాగే ఎలాంటి సమస్యలు ఉన్న మందుల సామేలు అనే నేను ముందుండి పని చేస్తానని చెప్పి ఏ రైతుకు ఆపతి శాపతొచ్చిన నేనే ముందుంటానని కొనుగోలు కేంద్ర విషయంలో ప్రతి గింజ మేమే కొని రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏర్పాటు చేస్తున్నాము ఎవరికి ఎలాంటి అవాంతరాలు వచ్చినా మాకు తెలియపరచాలని రైతులకు భరోసా ఇచ్చిన మందుల సామేలు

ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఎంపీడీవో ఏవో ఏపీవో ఏపీఎంసీ లు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి ఎ యన్ డైరెక్టర్లు ఓటీ కమిటీ మెంబర్స్ పంచాయతీ కార్యదర్శి గ్రామ సిబ్బంది మహిళలు రైతు సోదరులు హమాలీలు వివోఏలు తదితరులు పాల్గొన్నారు